RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి **ఆంధ్రప్రగతి**

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 277 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

మంగళవారం 11 జూన్ 2024

# చంద్రబాబు మంత్రివర్గం ఇదేనా..?



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 10:
యావత్ తెలుగు ప్రజానీకం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆ మాట వినే సమయం వచ్చేసింది. 'నారా చంద్రబాబు నాయుడు అనే నేను' అంటూ సాగే ప్రమాణ స్వీకార కార్యక్రమం జూన్ 12 న జరగబోతుంది.కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి ఐటీ పార్క్ సమీపంలో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలోనే ఉండే ఈ ప్రదేశంలో ఈ నెల 12న ఉదయం 11 గంటల 27నిమిషాలకు చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రధాని మోదీ సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రముఖులు హాజరు అవుతున్నారు.
ఇక చంద్రబాబు మంత్రి వర్గంలో ఎవరెవరికి ఛాన్స్ దక్కుతుందో అనే ఆసక్తి నెలకొంది. ఈసారి మంత్రి పదవి ఆశిస్తున్న నేతలు చాలామందే ఉన్నారు. ముఖ్యంగా టీడీపీ నుంచి ఆశావహులు ఎక్కువగా ఉన్నారు.. పార్టీలో సీనియర్లు చాలామంది ఈసారి రేసులో ఉన్నారు. అటు జనసేన, బీజేపీలకు కూడా మంత్రివర్గంలో స్థానం కల్పించాల్సి ఉంటుంది. దీంతో చంద్రబాబు ఎవరికీ ఆ పదవులు కట్టబెడతారో అని మాట్లాడుకుంటున్నారు. ఈ తరుణంలో సోషల్ మీడియా లో ఓ లిస్ట్ వైరల్ గా మారింది. ఆ లిస్ట్ లో పలువురికి మంత్రి పదవులు ఇస్తున్నట్లు రాసి ఉండడంతో అంత ఆ లిస్ట్ గురించే మాట్లాడుకుంటున్నారు.
మరి ఈ లిస్ట్ లో ఉన్నట్లే మంత్రి పదవులు దక్కబోతున్నాయా..? అనేది చూడాలి.

**చంద్రబాబు కొత్త కాబినెట్ ఇదే**

పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం – హోంశాఖ
నారా లోకేష్ – మున్సిపల్ , ఐటీశాఖ
కింజరాపు అచ్చెన్నాయుడు – ఆర్థికశాఖ
నిమ్మకాయల చినరాజప్ప –
గోరంట్ల బుచ్చయ్య చౌదరి –
పౌరసరఫరాలశాఖ
పితాని సత్యనారాయణ – బీసీ వెల్ఫేర్
రఘురామ కృష్ణరాజు – స్పీకర్
బొండా ఉమామహేశ్వరరావు – రవాణా
%ఒ% రోడ్లు, భవనాలశాఖ
ఆనం రాంనారాయణరెడ్డి – నీటిపారుదలశాఖ
సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి –
వ్యవసాయశాఖ
పయ్యావుల కేశవ్ – రూరల్ డెవలెప్మెంట్
పరిటాల సునీత – ఉమెన్ – ఫ్యామిలీ వెల్ఫేర్
నందమూరి బాలకృష్ణ – సినిమాటోగ్రఫీ
పొంగూరు నారాయణ – విద్యాశాఖ
గంటా శ్రీనివాసరావు – పంచాయతీరాజ్
చింతకాయల అయ్యన్నపాత్రుడు – అటవీ ,పర్యావరణశాఖ
భూమా అఖిలప్రియ – టూరిజం ,సాంస్కృతిక శాఖ
మహ్మద్ షారూఖ్ – మైనార్టీ
నాదెండ్ల మనోహర్ – పరిశ్రమలు ( జనసేన)
మండలి బుద్ద ప్రసాద్ – పశుసంవర్ధకశాఖ (జనసేన)
కామినేని శ్రీనివాస్ – వైద్య ఆరోగ్యశాఖ (బీజేపీ)
విష్ణకుమార్ రాజు – దేవాదాయశాఖ (బీజేపీ)
కొణతాల రామకృష్ణ – విద్యుత్శాఖ ( జనసేన)
జ్యోతుల నెహ్రూ – ఎక్సైజ్ శాఖ

## వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు బీజేపీలో చేరాలని చూస్తున్నారు.

**-త్వరలోనే వైసీపీ భూస్థాపితం అవుతుందని వ్యాఖ్యలు.**
**-వైసీపీ వాళ్లను బీజేపీలో చేర్చుకోబోమని స్పష్టీకరణ.**
**-జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 10:
జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఇవాళ ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలో రైతుల ఉద్యమ శిబిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు బీజేపీలో చేరాలని చూస్తున్నారని తెలిపారు. అయితే, వైసీపీ వాళ్లను బీజేపీలో చేర్చుకోబోమని స్పష్టం చేశారు. వైసీపీ త్వరలోనే భూస్థాపితం అవుతుందని ఆదినారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల్లో జగన్ ఓటమికి అమరావతి ఉద్యమం కూడా ఓ కారణమని అభిప్రాయపడ్డారు. రాజధానిని తరలించాలని చూసిన జగన్ కు ప్రజలే బుద్ధిచెప్పారని అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ 151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపీలను గెలవగా... ఈసారి ఘోరంగా 11 మంది ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలు మాత్రమే గెలిచారు.

## కస్టోడియల్ టార్చర్ పై ఎస్పీకి ఫిర్యాదు చేసిన రఘురామకృష్ణంరాజు.!



ఆంధ్ర ప్రగతిఅమరావతి జూన్ 10:
జగన్ ప్రభుత్వంలో తనపై జరిగిన కస్టోడియల్ టార్చర్ పై... గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేసిన... నరసాపురం మాజీ ఎంపీ, ఉండి శాసనసభ్యుడు... కనుమూరి రఘురామరాజు తనపై పోలీస్ కస్టడీలో జరిగిన హత్యాయత్నానికి బాధ్యులుగా సిఐడి మాజీ చీఫ్ సునీల్ కుమార్, సీతారామాంజనేయులు, వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అప్పటి సిఐడి అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్... తనకు అయిన గాయాలపై కోర్టుకు తప్పుడు నివేదిక ఇచ్చిన గుంటూరు జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ప్రభావతి లను పేర్కొంటూ ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు కంప్లైంట్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తే తనను చంపేస్తానని పివి సునీల్ కుమార్ బెదిరించారని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజుఫిర్యాదు చేశారు.

## టీచర్ల బదిలీల పేరుతో కోట్లు దోచుకున్న బొత్స.!

**-సహకరించిన అధికారులు, కమిషనరేట్ కీలక అధికారి.**
**-బదిలీల్లో అవకతవకలపై విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్.**
**-ఏసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన టీడీపీ పోలీస్ వర్లరామయ్య.**



# బిజెపిలోకి దూకడానికి అవినాష్ రెడ్డి 'రెడీ' !



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 10:
అనుబంధం, ఆత్మీయత అంతా ఒక బూటకం.. ఆత్మతృప్తికై మనుషులు ఆడుకునే నాటకం.. వింత నాటకం..' అని ఒక సినిమా కవి పాట పాడినట్టు... వైఎస్ జగన్, వైఎస్ అవినాష్ రెడ్డి మధ్య వున్న ఆత్మీయత, అనుబంధాలు ముగింపు దశకు చేరుకున్నాయి.'చిన్న పిల్లోడు.. అమాయకుడు' అని సర్టిఫికెట్ ఇచ్చి, బాబాయ్ మర్డర్ కేసు నుంచి అవినాష్ రెడ్డిని జగన్ తప్పిస్తూ వచ్చారు. ఇప్పుడు అదే అవినాష్ రెడ్డి జగనన్నకు జలక్ ఇవ్వడానికి రెడీ అయ్యారు. మంచి ముహూర్తం చూసుకుని బీజేపీలోకి జంప్ అవ్వడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు.
రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు వుండరని అంటూ వుంటారు.. శాశ్వత బంధువులు కూడా వుండరని అవినాష్‌రెడ్డి మరోసారి ప్రూవ్ చేయబోతున్నారు. తన ఎంపీ సీటు కోసం సొంత బాబాయ్ వివేకానందరెడ్డి గొడ్డలితో ముద్దాడి పైకి పంపించాడనే ఆరోపణలు అవినాష్ రెడ్డి మీద వున్నాయి. అలాంటిది తన స్వార్థం కోసం జగనన్నకు జలక్ ఇవ్వకుండా ఎలా వుంటారు?అవినాష్ రెడ్డి కోసం జగన్ ఎన్నో త్యాగాలు చేశారు. ప్రజలకు దూరమయ్యారు.. కుటుంబానికి దూరమయ్యారు.. ఎన్నో నిందలు భరించారు..కానీ, నీ త్యాగం నీదే.. నా దారి నాదే అంటూ జగనన్నకి అవినాష్ రెడ్డి నమ్మక ద్రోహం రుచి చూపించబోతున్నారు. తమ్ముడూ తమ్ముడూ అని పాకులాడిన జగన్‌కి తన కుమ్ముడు ఏ రేంజ్‌లో వుంటుందో అవినాష్ అనుభవంలోకి తీసుకురాబోతున్నారు. లెక్కప్రకారం ఈసారి ఎన్నికలలో కడప ఎంపీ నియోజకవర్గం నుంచి అవినాష్‌రెడ్డి ఖాయంగా ఓడిపోవాల్సినవాడే. షర్మిల పుణ్యామా అని ఓట్లు చీలిపోయి టీడీపీ అభ్యర్థి ఓడిపోయాడు. షర్మిలే కనుక పోటీ చేయకుంటే అవినాష్ రెడ్డి ఈసారి ఎంపీగా గెలిచేవాడు కాదు. అయినప్పటికీ, అవినాష్ రెడ్డి జైలుకు వెళ్ళకుండా ఎంపీ సీటు కాపాడలేదు. ఎందుకంటే, ఇంతకాలం అవినాష్‌రెడ్డిని కాపాడుకుంటూ వచ్చిన జగనన్న రెక్కలు తెగిన పక్షిలా పక్కన పడి వున్నాడు.
ఇక జగన్ని నమ్ముకుంటే, తన పని శ్రీకృష్ణ జన్మస్థానమే అని అర్థం చేసుకున్న అవినాష్, తనను తాను కాపాడుకునే ఆత్మరక్షణ మార్గాలను వెతుక్కోవడం ప్రారంభించారు. అందులో చాలా ముఖ్యమైనది బీజేపీ తీర్థం పుచ్చుకోవడం. ఈసారి ఎన్నికలలో వైసీపీ మొత్తం నాలుగు ఎంపీ స్థానాల్లో గెలిచింది. రాజంపేట నుంచి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తిరుపతి నుంచి డాక్టర్ మద్దిల గురుమూర్తి, అరకు నుంచి డాక్టర్ గుమ్మా తనూజారాణి వైసీపీ అభ్యర్థులుగా గెలిచారు.నిన్నటి వరకు జగనన్నకి జై కొట్టిన ఎంపీ మిథున్ రెడ్డి కేంద్రంలో తనకున్న పరిచయాలను ఉపయోగించుకుని తనతోపాటు తిరుపతి, అరకు ఎంపీలను కూడా బీజేపీలోకి తీసుకెళ్ళడానికి సిద్ధంగా వున్నారు. ఇక అవినాష్ రెడ్డి స్వయానా జగన్‌కి తమ్ముడు కాబట్టి, రాముడి వెంట లక్ష్మణుడిలా వుంటారని అవినాష్ రెడ్డి జోలికి రాలేదు. అయితే, నేను కూడా మీవెంటే బీజేపీలోకి వస్తానని అవినాష్ రెడ్డే స్వయంగా మిథున్ రెడ్డిని రిక్వెస్ట్ చేశారని, ఈ విషయాన్ని మిథున్ రెడ్డి బీజేపీ అగ్రనాయకత్వం దృష్టికి తీసుకెళ్ళడంతో, అక్కడ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టు సమాచారం. జాతీయ స్థాయిలో తన పార్టీని మోయడానికి 'ఆ నలుగురు' ఎంపీలైనా వున్నారని ఊరట చెందుతున్న జగన్మోహన్‌రెడ్డి వెంట ఇప్పుడు 'ఆ నలుగురు' కూడా వుండరని అర్థమైపోయింది.ఇప్పటికే మిగతా ముగ్గురూ జగన్మోహన్ రెడ్డి వైపు నుంచి ఫోన్ వెళ్తే లిఫ్ట్ చేయడం లేదన్నట్టు తెలుస్తోంది. ఇక తమ్ముడు అవినాష్ మాత్రం.. ఇంతకంటే నాకు వేరే మార్గం లేదు జగనన్నా అని క్లియర్‌గా చెప్పినట్టు సమాచారం. కాకపోతే, అవినాష్‌రెడ్డిని పార్టీలోకి తీసుకుని, అతనికి వివేకా మర్డర్ కేసు నుంచి రక్షణ కల్పించడం వల్ల భారతీయ జనతా పార్టీ ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కోక తప్పదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఏపీ మద్యం స్కామ్ లో అప్రూవల్ గా వాసుదేవరెడ్డి..?



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 10:
ఏపీలో ఐదేళ్ల పాటు సాగిన దోపిడీ వ్యవహారం అంతా పూసగుచ్చినట్లుగా వివరించి అసలు నిందితుల్ని జైలుకు పంపి.. తాను బయటపడేందుకు ఏపీబీసీఎల్ మాజీ ఎడీ వాసుదేవరెడ్డి సిద్ధమయ్యారు.ఆయనపై ఇప్పటికే సీఐడీ కేసు నమోదయింది. రైల్వే ట్రాఫిక్ సర్వీస్‌కు చెందిన ఆయనను వైసీపీ నేతలు ఏపీకి పిలిపించి.. ఆయన కేంద్రంగానే మద్యం దందా చేశారు. వేల కోట్ల ఈ మద్యం స్కాంలో మొత్తం వాసుదేవరెడ్డినే ప్రధాన పాత్రధారి. అయితే ఆయన కేవలం సంతకాలకే పరిమితమని.. కొంత కమిషన్ ఇచ్చి మిగతా అంతా ప్రభుత్వ పెద్దలే తీసుకునేవారని అంటున్నారు.తనకు కొంత విదిలించి.. మొత్తం కేసులు తనపై వేయాలని చేసిన కుట్రలపై దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి ఫీలవుతున్నారు. ఇప్పటికైనా నోరు తెరవకపోతే తన ఉద్యోగమే కాదు.. తన జీవితం కూడా పూర్తిగా జైలుకు పరిమితమవుతుందన్న అంచనాతో ఆయన మొత్తం వివరాలు బయట పెట్టేందుకు సిద్ధమయ్యారు. హైదరాబాద్ లోని వాసుదేవరెడ్డి విల్లాలో సీఐడీ అధికారులు సోదాలు సుదీర్ఘంగా నిర్వహిస్తున్నారు. వేల కోట్లఅవినీతికి సంబంధిచిన వ్యవహారాలు బయటపడుతున్నాయి.వాసుదేవరెడ్డి ఏపీకి చెందిన అధికారి కాదు కనీసం ఏపీ వ్యక్తి కాదు. ఆయన తెలంగాణ వ్యక్తి. రైల్వే అధికారి. తాము చేయాలనుకున్న అవినీతికి ఓ బకరా కోసమే ఆయనను తెచ్చుకున్నారు. ఇప్పుడు ఆయనకు అర్థమైంది. అందుకే తాను బయటపడాలనుకుంటున్నారు. అందర్నీ ముంచేద్దామనుకుంటున్నారు. ఈ విషయంలో వాసుదేవరెడ్డి అప్రూవర్ అయితే.. వైసీపీలో పై స్థాయి నుంచి విజయసాయిరెడ్డి వరకూ అందరూ మునిగిపోవడం ఖాయమే. ఎందుకంటే ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలకంగా ఉన్న కంపెనీ ఏపీ మద్యం వ్యవహారాల్లోనూ కీలకంగా ఉంది. అదంతా బయటకు వస్తుంది.

# ఏపీకి చంద్రబాబు పెద్దదిక్కు

## స్వామి స్వరూపానంద సంచలన వ్యాఖ్యలు..!



ఆంధ్ర ప్రగతి **విశాఖపట్నం జూన్ 10:**
ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంపై విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నానని చెప్పారు. చంద్రబాబును కొత్తగా పొగుడుతున్నానని ఎవరు భావించొద్దన్నారు.
క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఏపీని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఆదుకుంటారని ఆశిస్తున్నానని చెప్పారు. ఏపీ రాజధానిగా తీర్చిదిద్దే అమరావతిలో తమ పీఠానికి స్థలం ఉందని, అక్కడ పీఠాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అమ్మవారి కృపతో మూడో సారి బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని, కేదారనాథ్,హరిద్వార్‌తో సహా ఉత్తర భారత దేశాన్ని మోడీ బాగా అభివృద్ధి చేశారన్నారు.
త్వరలో ప్రమాణ స్వీకారం చేయబోతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు అమ్మవారి ఆశీర్వాదం ఉంటుందన్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన రామ్మోహన్ నాయుడుకు కేంద్ర మంత్రి పదవి లభించడం సంతోషకరమని, శ్రీ మహా లగ్నంలో 11.25 గంటలకు సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని ఇది శుభ లగ్నమన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అమ్మవారి అశీస్సులు ఉండాలని ఆశిస్తున్నానని చెప్పారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హయాంలో దేవాదాయ శాఖ అభివృద్ధి చెందాలని కోరుతున్నట్లు చెప్పారు.
వద్దన్నా కుంభాభిషేకం చేసినందుకే%ొ %శ్రీశైలంలో మాఘమాసంలో కుంభాభిషేకం వద్దని గతంలో ప్రభుత్వానికి లేఖ రాసినా వినలేదని ఫలితం ఏం జరిగిందో చూశారన్నారు. స్వరూపానందేంద్రది ప్రభుత్వాలపై బ్రతికే పీఠం కాదని, ఎప్పుడూ ప్రజల పక్షాన శారదా పీఠం ఉంటుందన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో మురళీమోహన్ గెలవాలని రాజమండ్రిలో భారీ ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించినట్టు గుర్తు చేశారు. రాజకీయాల్లో ఇప్పుడు పెద్ద దిక్కు చంద్రబాబు అని, బాబు హయాంలో టీటీడీ అభివృద్ధి జరగుతుందన్నారు. ఎరుక కంటే మరుపు ఎక్కువ, ఎందరో మంత్రులు, గవర్నర్ లు పీఠానికి వచ్చారని వైయస్సార్ సీపీ మంత్రులు మాత్రమే రాలేదన్నారు. ఇది ధర్మం కోసం పని చేస్తున్న పీఠమని, చంద్రబాబును కొత్తగా పొగుడుతున్నానని అనుకోవద్దన్నారు. చంద్రబాబు గెలవాలని గతంలో మురళీమోహన్ తో కలిసి సాధువులందరితో కలిసి సమావేశం నిర్వహించి పూజలు చేశామన్నారు. ఎవరికి భయపడి ఈ ప్రెస్ మీట్ పెట్టడం లేదని, తప్పుడు అభిప్రాయాలు వెల్లడించకుండా ప్రెస్ మీట్ పెడుతున్నట్టు చెప్పారు. చంద్రబాబు అంటే తనకు చాలా గౌరవమని, ఆయన సీనియర్ నేత అన, ఆయన ఆరోగ్యం బాగుండాలి, ఈ సారైనా దేవాలయాల పాలన బాగుండాలని స్వరూపాన%శీ%ద అకాంక్ష వ్యక్తం చేశారు.
వైసీపీ అధికారంలో ఉండగా విశాఖ శారదాపీఠానికి భూముల కేటాయింపు, భవన నిర్మాణ అనుమతులు వివాదాస్పదం అయ్యాయి. శారదాపీఠానికి ప్రాధాన్యత ఇవ్వడంపై విమర్శలు వచ్చినా ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు. ఎన్నికల సమయంలో వైసీపీ అధ్యక్షుడు విశాఖలో పర్యటించాలని భావించినా చివరి నిమిషంలో రద్దైంది. వైసీపీతో అత్యంత సన్నిహితంగా మెలిగిన విశాఖ పీఠాధిపతి ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలైన వెంటనే చంద్రబ్బాబుపై పొగడ్తలు గుప్పించడం చర్చనీయాంశంగా మారింది. విశాఖ శారదాపీఠం ఆధ్వర్యంలో రాజశ్యామల యాగం నిర్వహణ ద్వారా అయా పార్టీల ప్రభుత్వాలను ఏర్పాటులో దైవ అనుగ్రహం లభించేలా కృషి చేస్తారని శారదా పీఠానికి గుర్తింపు ఉంది. గత ఏడాది కూడా ఏపీ ప్రభుత్వ దేవాదాయ శాఖ ద్వారా విజయవాడలో స్వరూపానంద జగన్ తరపున భారీ ఎత్తున యాగాన్ని నిర్వహించారు. తెలంగాణ ఎన్నికలకు ముందు కేసీఆర్ స్వయంగా రాజ శ్యామల యాగాన్ని నిర్వహించారు.

# టీచర్ల బదిలీల పేరుతో కోట్లు దోచుకున్న బొత్స..!

ఆంధ్ర ప్రగతి మంగళగిరి జూన్ 10:
టీచర్ల బదిలీలలో అవినీతి అక్రమాలపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, టీడీపీ నేతలు ఏసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. బదిలీ పేరుతో కోట్లు దండుకున్న మాజీ మంత్రి బొత్స, ఆయన పీఏ, సహకరించిన అధికారులపై విచారణ చేపట్టి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగావర్ల రామయ్య మాట్లాడుతూ...
గత నెల 13న జరిగిన ఎన్నికల్లో ప్రజలు వైసీపీ ఛీ కొట్టి టీడీపీ కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించారు. పిల్లపోయినా పురుటివాసన పోనట్లు వైసీపీ నేతల అవినీతి పోవడంలేదు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన, ఆయన పేసీలోని అధికారులు, కమిషన్ కార్యాలయ ఉద్యోగులు టీచర్ల బదిలీ పేరుతో ఒక్కోక్క టీచర్ నుండి మూడు నుండి ఆరు లక్షల వరకు వసూళ్లకు పాల్పడి దాదాపు 60 కొట్లు దండుకున్నారు. బిడ్డలకు చదువు చెప్పి భావి భారత పౌరులుగా తీర్చి దిద్ది, నీతి, అవినీతికి తేడాలు తెలియజేసి సంస్కారవంతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులను మోసం చేయడం సిగ్గుచేటు.
జగన్ రెడ్డి స్కాం లతో పోలిస్తే ఇది పెద్దది కాకపోవచ్చు కాని.. విద్యాశాఖలో ఇంత దోపిడి ఎప్పూడూ జరగలేదు. టీచర్లు లబోదిబోమంటున్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చాక ఎవరైనా ట్రాన్ఫర్ చేస్తారా...? ఎలక్షన్ అయ్యాక కొత్త స్థానాల్లో చేరాలని చెప్పారు. ఎలక్షన్ లు అయ్యాక కొత్త గవర్నమెంట్ వచ్చింది. టీచర్ల బదిలీల్లో అవినీతి జరిగినట్లు గుర్తించారు. టీచర్ల బదిలీలు నిలిచిపోయాయి. ఇప్పుడు టీచర్లు లబోదిబో అంటున్నారు. ఇప్పుడు టీడీచర్లు అందరూ వారి నుండి దోచుకున్న మంత్రి, మంత్రిపీఏ, కమిషనరేట్ లో కిలకమైన అధికారి ఇళ్లపై దాదాపు 1600 మంది టీచర్లు దాడి చేసే పరిస్థితి వచ్చింది.
ఈ ప్రమాదం నుండి రక్షించడానికి ఏసీపీ కార్యాలయానికి వచ్చాం. కాని డీజీపీ లేరు. ఆయన ఉంటే ఏదోకటి తేల్చేవారు. మంత్రి సంగతి చూసేవారు. ఎస్పీ రవి ప్రకాశ్ మా ఫిర్యాదు తీసుకున్నారు. చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎవరికి ట్రాన్ఫర్ లు వచ్చాయో ఆ టీచర్లు ఒక్కొక్కరిని విచారిస్తే వాళ్లే మాజీ మంత్రి బొత్స బాగోతం, బొత్స పీఏ, కమిషనరేట్ లో ఆ కీలక అధికారి బాగోతం వారే భయటపెడతారు. ఈ ఇన్వెస్టిగేషన్ కు పెద్ద అధికారులు కూడా అవసరంలేదు ఒక ఎస్పై సరిపోతాడు. వారం రోజుల్లో బొత్స సంగతి తేలిపోతుంది. టూరిజం శాఖలో అవినీతిపై కూడా ఫిర్యాదు చేస్తాం. మంత్రులుగా ఉండి అవినీతికి పాల్పడిన వారందరూ శ్రీకృష్ణ జన్మస్థానం కు వెళతారు. అవినీతి చేసిన ఏమంత్రిని వదిలేది. మహిళామంత్రైనా సరే జైలుకు పోవాల్సిందే. అన్ని బయటకు వస్తాయి.. ఈ అవినీతి తెలిసే రాష్ట్ర ప్రజలు వైసీపీ నేతలను తరిమి తరమి కొట్టారు. చట్టపరిధిలో దర్యాప్తు జరుగుతుంది. ఏపీసీ, సీఐడీలు వైసీపీలో లాగా పనిచేయవు. వైసీపీ నేతలు శ్రీకృష్ణ జన్మస్థానంకు పోవడం ఖాయమన్నారు.
ఫిర్యాదు చేసిన నేతలు.. టీడీపీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్ బాబు, కోడూరి అఖిల్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు, విజయవాడ కార్పొరేటర్ మల్లికార్జున్ రావు, వల్లూరి కిరణ్ టిడిపి నాయకుడు తదితరులు ఉన్నారు.

# స్వామి స్వరూపానందపై నిప్పులు చెరిగిన... శ్రీనివాసానంద సరస్వతి..!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 10:
విశాఖ శారదా పీఠం అధిపతి స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి ఇవాళ మీడియా ముందుకు వచ్చి... తాము రాజకీయాలకు దూరం అని, తాము ఏ ప్రభుత్వంలోనూ తలదూర్చబోమని చెప్పారు. నాలుగేళ్ల తర్వాత ఇవాళే మీడియా ముందుకు వచ్చానని వెల్లడించారు. అయితే, స్వరూపానంద వ్యాఖ్యలపై ఏపీ సాధు పరిషత్ నేత శ్రీనివాసానంద సరస్వతి నిప్పులు చెరిగేలా స్పందించారు.
"నాడు ఆలయాల మీద, దేవతా విగ్రహాల మీద, అర్చకుల మీద, బ్రాహ్మణుల మీద, ఆశ్రమాల మీద దాడులు జరిగాయి. చిత్తూరులో వైసీపీ నేతలు భూ దందాలు చేసి రాత్రికి రాత్రి అచ్యుతానందస్వామిని చంపేశారు. ఏం స్వరూపానంద... ఇలాంటి స్వామీజీలపై హత్యాకాండలు జరుపుతుంటే ఎక్కడికి వెళ్లావ్ నువ్వు? ఆ రోజు మీ నోరు ఏమైంది? ఆ రోజు నీ పీఠం ఏమైంది? ఆ రోజు నువ్వు ఏమైపోయావ్? వైసీపీ పాలనలో స్వామిజీని అత్యంత దారుణంగా చంపేస్తే ఒక్క ప్రెస్ మీట్ పెట్టావా నువ్వు? సిగ్గులేకుండా కాషాయ ముసుగు వేసుకుని ఇంకా నాటకాలు ఆడుతున్నావా? రామతీర్థం... మీ విశాఖ శారదాపీఠానికి ఎంత దూరంలో ఉంది? రామతీర్థం ఆలయంలో రాముడి శిరస్సు ఖండిస్తే... దేశవిదేశాల్లో రామభక్తులు కన్నీరు పెట్టుకున్నారు. కానీ నువ్వు ఏమాత్రమైనా కరిగావా? నీదొక పీఠం... నువ్వొక స్వామివి! మళ్లీ నీకు కాషాయ దుస్తులు, చేతిలో దండం! సిగ్గులేదయ్యా నీకు... ఇప్పుడొచ్చి శ్రీరంగనీతులు చెబుతావా? ఇప్పుడు నీకు భయం కలుగుతోంది. అందుకే హడావిడిగా మీడియా ముందుకు వచ్చావు.
ఇప్పటికే హిందువులందరూ నిన్ను ఛీదరించుకుని, ఈయన హిందూ ధర్మానికి ద్రోహి అంటున్నారు. ఈయన ఒక స్వామి కాదు... ఒక వ్యాపారస్తుడిగా, ఒక భూకబ్జాదారుడిగా, సెటిల్మెంట్లు చేసుకునే వ్యక్తిగా దీనాతిదీనమైన స్థితిలో ఉన్నాడని హిందూ సమాజం ఈయనను అసహ్యించుకుని ఏ కార్యక్రమాలకు పిలవడం మానేసింది. నువ్వు చేస్తున్న దురాగతాలతో ఆ పీఠాన్ని చూసి అందరూ ఉమ్మివేస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డికి అమ్ముడుపోయిన మీరు.... ఇప్పుడు ఈ రాష్ట్రంలో మీ ఆటలు సాగవని, మీ మధ్యవర్తిత్వాలు ఇక జరగవని, మీ లాభార్జనకు ఉపయోగపడే సెటిల్మెంట్లు ఇక ఉండవని... ఇప్పుడు మీడియా ముందుకొచ్చి కొత్తగా కూనిరాగాలు తీస్తున్నారు... ఎవరికి తెలియదు మీ నిజస్వరూపం? జగన్ మోహన్ రెడ్డి హిందూ కార్యక్రమాలకు అడ్డుతగులుతుంటే ఎప్పుడైనా హెచ్చరించావా... నీ నోటికి పక్షవాతం వచ్చిందా? ఇప్పుడొచ్చి సిగ్గులేని మాటలు మాట్లాడతావా?
ఇక నీ పని అయిపోయింది. ఇవాళొచ్చి కొత్త కొత్త మాటలు మాట్లాడి సానుభూతి పొందాలని చూస్తే ఎవరు నమ్ముతారండీ! రాష్ట్రంలో మీరు క్రైస్తవులు, మహమ్మదీయులకు మాత్రమే ముఖ్యమంత్రి కాదండీ.. హిందువులకు కూడా మీరు ముఖ్యమంత్రి అని జగన్ కు ఎన్నోసార్లు చెప్పి చూశాం. ఆయన పట్టించుకోలేదు. ఆయన భార్య వైఎస్ భారతి వెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని టిష్యూ పేపర్ లో చుట్టి పక్కన పడేయడం అందరూ చూశారు. ఏమయ్యా స్వరూపానంద... వెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని చెత్తబుట్టలో పడేస్తే, ఇది తప్పు అని చెప్పగలిగావా?
ఓ ప్రభుత్వాన్ని తిడతావు, ఓ ప్రభుత్వాన్ని ఆకాశానికెత్తేస్తావు, మంత్రులను రప్పించుకుంటావు... బ్లాక్ మెయిలింగ్ చేస్తావు, రకరకాల కుయుక్తులకు పాల్పడతావు... ఆ అవినీతి సొమ్ముతో ఉపన్యాసాలు చెబుతుంటావు. ఈ శరీరం అశాశ్వతం అంటూ అందరికీ హితబోధ చేస్తుంటావు... మరి నువ్వేమైనా ఈ వందల కోట్లు మోసుకుని వెళతావా?
ఓసారి ఆత్మ పరిశీలన చేసుకో స్వరూపానందా! ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకో... తప్పులు సరిదిద్దుకుని సక్రమ మార్గంలో నడిస్తే హిందూ సమాజం నిన్ను క్షమిస్తుంది. కానీ, నువ్వు పశ్చాత్తాపం లేకుండా, తప్పు మీద తప్పు చేస్తూ, వాటిని కప్పిపుచ్చుకుంటూ... ఇవాళేదో చంద్రబాబునాయుడి గారి మీద ప్రేమ ఉన్నట్టు మాట్లాడుతున్నావు.
నీకు నిజంగా చంద్రబాబుపై ప్రేమే ఉంటే... రామతీర్థం ఘటన జరిగినప్పుడు చంద్రబాబు కొండపైకి వస్తే ఆయనకు కనీసం అభినందనలు తెలియజేశావా నువ్వు? మా హిందూ ధర్మం కోసం చంద్రబాబు నాలుగు అడుగులు వేశారని చంద్రబాబును ప్రశంసించావా నువ్వు? నీకు చంద్రబాబుపై అభిమానం ఉందని నమ్మమంటావా? ఎందుకయ్యా మొసలి కన్నీరు కార్చుతావు? 30 సంవత్సరాల నుంచి పీఠాధిపతిగా ఉన్నానని చెబుతున్నావు... ఏం చేశావు ఈ 30 ఏళ్లు? ఎక్కడైనా సరే హిందూ సమాజంలో చర్చకు వస్తారా... మేం సిద్ధం. ఎవరు ధర్మం కోసం ఉన్నారో, ఎవరు ధర్మాన్ని అంగట్లో సరుకులా అమ్మేస్తున్నారో హిందూ సమాజం చెబుతుంది. మీ శారదా పీఠం ధర్మం కోసం పనిచేస్తోందా, ధనం కోసం పనిచేస్తోందా? రండి సమాజంలోకి... తేల్చుకుందాం! కాషాయం ముసుగులో హిందుత్వానికి కళంకం తెచ్చిపెట్టిన పీఠంగా మీ శారదా పీఠం చరిత్రలో నిలిచిపోతుంది" అంటూ శ్రీనివాసానంద సరస్వతి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# ఏపీలో మందుబాబులకు గుడ్ న్యూస్..

## మళ్లీ పాత బ్రాండ్ల అమ్మకాలు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 10:
ఆంధ్రప్రదేశ్‌లో మందుబాబులకు గుడ్ న్యూస్ చెప్పేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ నెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయబోతున్న సంగతి తెలిసిందే. చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే కొత్త లిక్కర్ పాలసీ అమలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాదు మద్యం అమ్మక విధానం రద్దు చేస్తూ పొత్త పాలసీ ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాదు పాత బ్రాండ్ మద్యం అమ్మకాల ప్రారంభానికి సైతం కసరత్తు మ్మొదలైంది. సంపూర్ణ మద్య నిషేధంలో భాగం అంటూ వైసీపీ ప్రభుత్వం ధరలను విపరీతంగా పెంచిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా పేరొందిన బ్రాండ్‌లను పక్కనపడేసి కొత్త రకం బ్రాండ్‌లను అదుబాటులోకి తీసుకువచ్చింది. నాసిరకం మద్యం అంటూ అప్పట్లో టీడీపీ, జనసేన, బీజేపీలు పెద్ద ఎత్తున ఆరోపణలు సైతం వినిపించిన సంగతి తెలిసిందే. వైసీపీ నేతలకు మేలు చేసే లోపభూయిష్టమైన ఈ మద్యం పాలసీని రద్దు చేస్తూ నూతన ప్రభుత్వం కొత్త పాలసీని ముందుకు తెచ్చే అవకాశం ఉంది.

### ప్రస్తుత లిక్కర్ పాలసీ రద్దు

మద్యం అమ్మకాల్లో మార్పులు మద్యం ప్రియులకు గుడ్ న్యూస్ చెప్పేందుకు చంద్రబాబు నాయుడు సర్కార్ సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు నుంచే ఏపీలో మద్య పాలసీపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొత్త పాలసీకి సంబంధించి కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు



బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రస్తుత లిక్కర్ పాలసీ రద్దు చేసి కొత్త లిక్కర్ పాలసీని తీసుకువచ్చే దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుత లిక్కర్ పాలసీ రద్దుతోపాటు నాణ్యమైన బ్రాండ్లను అధికారంలోకి తీసుకువచ్చేందుకు కొత్త ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నాణ్యత కలిగిన బ్రాండ్లను మాత్రమే అందుబాటులో ఉంచుతామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

### వేలం పాట ద్వారా మద్యం దుకాణాలు

మరోవైపు ఏపీలో మద్యం దుకాణాలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుపుతున్న సంగతి తెలిసిందే. అయితే చంద్రబాబు నాయుడు కొత్త ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేసి తిరిగి వేలం పాట ద్వారా బార్లు, మద్యం దుకాణాలు కేటాయించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఉన్న 3,600 మద్యం దుకాణాలకు టెండర్ సిస్టం ద్వారా ఇవ్వాలని భావిస్తున్నారు. టెండర్ విధానంలో రూరల్ ప్రాంతంలో ఒక్కో దుకాణానికి రూ.45వేలు, అర్బన్ ఏరియాలో రూ.55వేలు డిపాజిట్ చేసే విధంగా నిబంధనలను తీసుకురాబోతున్నట్లు ప్రచారం జరుగుతుంది. కల్తీ లేని మద్యాన్ని, దేశ వ్యాప్తంగా పేరున్న పాత బ్రాండ్లను వినియోగదారుడికి అందించే విధంగా ప్రభుత్వం ఈ మార్పులు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం వల్ల మద్యం ద్వారా వచ్చే ఆదాయం భారీగా పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ఇందుకు సంబంధించిన కసరత్తులు ఇప్పటికే ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అలాగే పాత బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయానికి పెరగడమే కాకుండా మద్యం రేట్లు కూడా తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుత డిస్టలరీలను రద్దు చేస్తూ తిరిగి కొత్త మద్యం దుకాణాలకు డిపాజిట్ ధరలను నిర్ణయించే అవకాశం ఉంది.

### అందుబాటులోకి కింగ్ ఫిషర్ బీరు

ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్‌లోని మందుబాబులకు కొత్త ప్రభుత్వం తీపికబురు చెప్పే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్రంలో నాన్ బ్రాండ్ లిక్కర్ సేల్స్‌పై గతంలో తీవ్ర విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఏపీలో మళ్లీ కింగ్ ఫిషర్ బీరును అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. తాజాగా కేఎఫ్ బీర్లను కంటైనర్లలో తీసుకొచ్చి గోడౌన్‌లలో నిల్వ చేసినట్లు తెలుస్తోంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే కొత్త లిక్కర్ పాలసీ అమలులోకి వచ్చిన వెంటనే స్టేట్ వైడ్ గా బ్రాండెడ్ మద్యం విక్రయాలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో కింగ్ ఫిషర్ బీర్ అందుబాటులోకి తీసుకువచ్చిన నేపథ్యంలో మందుబాబులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 11 జూన్ 2024

# కొత్త సంస్కృతికి

## తెర లేపుతున్న టిడిపి నాయకులు



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూన్ 10: నంద్యాల మండలం రాయమలుపురం గ్రామంలో వైయస్సార్ ప్రభుత్వంల%శ్రీ% చేపట్టిన అభివృద్ధిలో భాగంగా నిర్మించిన సచివాలయాలు, సిసి రోడ్లకు సంబందించి ఏర్పాటు చేసిన ప్రారంభించిన శిలాఫలకాలను టిడిపి నాయకులు విధ్వంసం చేస్తూ నంద్యాల నియోజకవర్గంలో కొత్త సంస్కృతికి తెరలేపు తున్నారని రాయామాల్పురం గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతనైతే అభివృద్ధి చేయాలి కానీ అభివృద్ధికి గుర్తులుగా ఉన్న శిలాఫలకాలను విధ్వంసం చేయడం సరికాదన్నారు.

నంద్యాల మండలం అధ్యక్షుడు శెట్టి ప్రభాకర్, పూల శ్రీను మాట్లాడుతూ... నంద్యాల నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం లో సంక్షేమ అభివృద్ధిని మాత్రమే ప్రజలకు అందించామని, ఎక్కడ కూడా దౌర్జన్యాలకు విధ్వంసాలకు దాడులకు తావు లేకుండా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పరిపాలన సాగించారన్నారు. తెలుగుదేశం నాయకులు గెలిచిన



మొదటి రోజు నుండే గ్రామాలలో విధ్వంసాలు, దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు విధ్వంసాలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నంద్యాలలో ఘనంగా

## బాలకృష్ణ జన్మదిన వేడుకలు





ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 10: నంద్యాల పట్టణంలో స్థానిక టిడిపి కార్యాలయం (ఖలీల్ టాకీస్) నందు సినీ హీరో , హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో బాలకృష్ణ అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ , ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నేటి తరంలో సాంఘిక, పౌరాణిక జానపథ చిత్రాల్లో నటించి మెప్పించిన ఏకైక నటుడు, సినీ రంగం నుంచి వచ్చి హిందుపూరు శాసనసభ్యునిగా మూడోసారి ఎన్నికై ప్రజా సేవలో కూడా తనకు ఎవరూ సాటి లేరని నిరూపించుకుని, బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ద్వారా వేలాదిమంది ప్రాణాలు కాపాడిన మహెూన్నత వ్యక్తి నందమూరి బాలకృష్ణ గారని వారు ఈరోజు 64వ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు . వారికి ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని వారు మరింత ఉన్నంత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , కార్యకర్తలు , నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మొట్టమొదటి అన్న క్యాంటీన్ ప్రారంభం

ఆంధ్ర ప్రగతి హిందూపురం జూన్ 10: హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడినందుకు తన నియోజకవర్గ పరిధిలోని మొట్ట మొదటి అన్న క్యాంటీన్ ను ప్రారంబించారు. హిందూపురం నియోజకవర్గ నికి 3 వ సారి ఎమ్మెల్యే గా అయింనందుకు హిందూపూర్ ప్రజలకు తను రుణపడి ఉంటానని తెలిపిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు.



# జగన్ పై సంచలన వ్యాఖ్యలు చేసిన కాటసాని..!

ఆంధ్ర ప్రగతి కర్నూలు జూన్ 10: ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో టిడిపి పార్టీ కూటమిలో భాగంగా 164 సీట్లు గెలిచింది.. వైసీపీ పార్టీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. దీంతో చాలా మంది నేతలు వైసిపి పార్టీ ఓడిపోవడానికి గల కారణాలను సైతం విశ్లేషిస్తూ ఉన్నారు. ఇప్పుడు తాజాగా ఆంధ్రప్రదేశ్ లోని పాణ్యం మాజీ ఎమ్మెల్యేవైసీపీ సీనియర్ నేత కాటసాని రాంభూపాల్ రెడ్డి పలు వ్యాఖ్యలు చేయడం జరిగింది. ముఖ్యంగా జగన్ అధికారులు తమ మాట విని ఉంటే వైసిపి పార్టీకి ఈ రోజున ఇలాంటి దుస్థితి వచ్చేది కాదంటూ కూడా వెల్లడించారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలామందిని ఇబ్బందులకు గురిచేసింది అంటూ కాటసాని తెలియజేశారు. తాము ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వద్దని చెప్పామని కానీ ఎవరు ఈ విషయాన్ని వినలేదని తెలిపారు. అందుకే వైసిపి ఓటమి కి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ముఖ్య కారణమని వెల్లడించారు. అంతేకాకుండా ఇసుక ,మద్యం వల్ల కూడా తాము ఓడిపోయామని ఒప్పుకున్నారు. రైతుల భూములను లాక్కుంటున్నారని ప్రచారం టిడిపి పెద్ద ఎత్తున చేసిందని వీటితో పాటు కొన్ని తప్పులు చేయడం వల్లే మేము ఓడిపోయామని



వెల్లడించారు. అలాగే అధికారుల మాట కూడా వినివుంటే గెలిచే వాళ్ళమని తెలియజేశారు కాటసాని..లక్ష రూపాయలు రుణమాఫీ చొప్పమన్నా కూడా పరిస్థితి ఇలా ఉండేది కాదని వెల్లడించారు తాము నియోజకవర్గంలో అభివృద్ధి చేయడమే తప్పయితే తమని క్షమించాలని కూడా వెల్లడించారు..తాము ఎప్పటికీ ప్రజాక్షేత్రంలోనే ఉండి ప్రజల కోసమే పోరాడుతూ ఉంటామని మాజీ నేత కాటసాని తెలియజేశారు. తన నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేసినప్పటికీ తమను ఓడించడం చాలా బాధాకరంగా ఉంది అంటూ వెల్లడించారు కానీ ప్రజల తీర్పును మాత్రం ఖచ్చితంగా ఆశీర్వదిస్తానంటూ తెలియజేశారు వైసిపి సీనియర్ నేత కాటసాని రాంభూపాల్ రెడ్డి.. ప్రస్తుతం ఈ నేత చేసిన వాక్యాలు సైతం వైరల్ గా మారుతున్నాయి.

# మెగా డీఎస్సీ పైన తొలి సంతకం అన్న హామీని నెరవేర్చాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 10': డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన డివైఎఫ్ఐ టౌన్ జనరల్ బాడీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు టి.రమేష్ కుమార్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నరసింహ గారు హాజరు కావడం జరిగిందని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. అదేవిధంగా ఈ జనరల్ బాడీ డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు వెంకట చిరు అధ్యక్షత న నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతీ యువకులను నిరుద్యోగులను ఉద్యోగాలు ఇస్తామని హామీలు ఇచ్చి ఇవ్వకుండా వారిని మోసం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని వారి ఓట్లతో తగిన బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపారు యువతీ యువకులను నిరుద్యోగులను మోసం చేసిన ఏ ప్రభుత్వం అధికారంలో ఎప్పటికీ ఉండదని మరోసారి ఈ ఎన్నికలతో చెప్పారు అన్నది అందరికీ తెలుస్తుంది. ఇప్పటికైనా వచ్చిన ప్రభుత్వమే నా యువతీ యువకులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అదేవిధంగా నే గా డీఎస్సీ పైన తొలి సంతకం అన్న హామీని ఈ కూటం ప్రభుత్వం నెరవేర్చాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్యగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# గిరిజనులకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని కోరిన టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప



ఆంధ్రప్రగతి కర్నూలు జూన్ 10: రాష్ట్రంలో త్వరలో ఏర్పాటు కానున్న మంత్రి వర్గంలో ఇద్దరు గిరిజన నేతలకు మంత్రి పదవులు కల్పించాలని సోమవారం విజయవాడలో టీడీపీ అగ్ర నేత లోకేష్ ను కలిసి కోరడం జరిగింది. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ గిరిజనులకు అటవీ,గిరిజన సంక్షేమ శాఖలు కేటాయించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువగా గిరి శిఖర గ్రామాలు ఉన్నాయని అక్కడ రోడ్ల నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు పొందడంలో తీవ్రమైన జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గిరిజన ప్రాంతాల్లోని ఎంతో విలువైన ఖనిజ సంపదను,కలపను కాపాడుకోవాలంటే అటవీ శాఖ ,గిరిజన సంక్షేమ శాఖలను గిరిజన నేతలకు కేటాయించా లని విజ్ఞప్తి చేశారు. ఆయా శాఖలను గిరిజన నాయకులకు ఇవ్వడం ద్వారా గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని తద్వారా విద్య,వైద్య సౌకర్యాలు మెరుగుపడుతుందని అన్నారు. త్వరితగతిన ప్రగతి పనులకు అనుమతులు లభిస్తాయని అన్నారు. సకల సదుపాయాలతో గిరిజన ప్రాంతాలు వెలిగిపోతాయని అన్నారు.

# క్రీడలే ,క్రీడాకారుల జీవితానికి ఉజ్వల భవిష్యత్తు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 10: ఈ సందర్భంగా నెరవాటి అకాడమీ చైర్మన్ డాక్టర్ వినోద్ కుమార్ డాక్టర్ లక్ష్మయ్య శ్రీనివాసులు గుప్తా మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తుల గురి కాకుండా క్రీడాకారులు ఆరోగ్యానికి ఉత్తేజ నింపే విధంగా నంద్యాల పట్టణంలోని పాలిటెక్నిక్ కాలేజ్ సమీపంలో నెరవాటి అకాడమీ స్టేడియం నందు సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది వాటిని నంద్యాల ప్రజల సద్వినియం చేసుకొని ఆరోగ్యం వంతంగా ఉండాలని వాళ్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముగింపు సభకు విచ్చేసిన ముఖ్య అతిథులుగా, పాల్గొన్న డాక్టర్ రవి కృష్ణ , హేమంత్ రెడ్డి అకాడమీ, నాగభూషణం, మరియు గెలివిశ్రీధర్ బ్యాట్మెంటన్ క్రీడలలో విజేతలు గా నిలిచిన వారికి, బహుమతులతో మరియు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారికి సత్కరించడం జరిగింది. అదేవిధంగా నేరవాటి బ్యాట్మెంటన్ అకాడమీక్రీడాకారుల, కోచ్ సాయినాథ్ రెడ్డి మరియు చిన్న, క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

# హోంగార్డు ప్రసాద్ సేవలు అభినందనీయం

-ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల నడుమ తమ శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్ష.
-జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి .



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 10:
నంద్యాల జిల్లాలోని నంద్యాల హోంగార్డు యూనిట్ నందు పి వి డి ప్రసాద్ హెచ్ జి 315 హోంగార్డ్ గా 1982 సంవత్సరంలో విధులలో చేరి నంద్యాల సబ్ డివిజన్ లోని పలు పోలీస్ స్టేషన్ లలో మరియు శ్రీశైలం ,మహానంది టెంపుల్ మొదలగు ప్రాంతాలలో విధులు నిర్వహించడం జరిగింది. ఇలా సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి పదవి వీరమణ పొందడం అభినందనీయమని, ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించడం ఎంతో గొప్పదని, మనమంతా ఒకే పోలీసు కుటుంబమని, మీ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల నడుమ గడపాలని, , పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా నన్ను సంప్రదించవచ్చని, ఏ సమయంలో అయిన అందుబాటులో ఉండి తోడ్పాటును అందిస్తానని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తెలియజేస్తూ నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు డిపిఓ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నిజాముద్దీన్ ,ఎస్పీ సీసీ నాగరాజు,ఆర్మ్మార్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్, హోంగార్డు ఇంచార్జి జమాల్, తోటి హోంగార్డు సిబ్బంది రవికుమార్ ,బొబ్బిలి, నరసింహులు మేరి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి గుడ్ బై చెప్పిన నెల్లూరు మేయర్ స్రవంతి.!

-తాము ఈ స్థాయిలో ఉండడానికి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కారణమన్న స్రవంతి దంపతులు.




ఆంధ్ర ప్రగతి నెల్లూరు జూన్ 10: నెల్లూరు మేయర్ స్రవంతి, ఆమె భర్త పొట్లూరి జయవర్ధన్ వైసీపీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా స్రవంతి మీడియాతో మాట్లాడారు. తాము రాజకీయాల్లో ఈ స్థాయిలో ఉన్నామంటే అందుకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కారణమని వెల్లడించారు. తనకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదని, కానీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్పొరేటర్ గా అవకాశం ఇచ్చి రాజకీయాల్లో ప్రోత్సహించారని తెలిపారు. శ్రీధర్ రెడ్డి వైసీపీని వీడినప్పుడు, కొన్ని ఒత్తిళ్ల కారణంగా తాము ఆయన వెంట నడవలేకపోయామని స్రవంతి విచారం వ్యక్తం చేశారు. అయినప్పటికీ శ్రీధర్ రెడ్డి తమను పల్లెత్తు మాట అనలేదని పేర్కొన్నారు. జరిగిన విషయాలను పెద్ద మనసుతో మన్నించి, తమను అక్కున చేర్చుకోవాలని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

# ప్రజలు ఓడించినా జగన్ రక్తచరిత్ర ఆపడంలేదు: లోకేశ్

కర్నూలు టీడీపీ నేత గౌరీనాథ్ హత్యపై వ్యాఖ్యలు



అమరావతి ఆంధ్ర ప్రగతి జూన్ 10: 'ఫ్యాక్షన్ పాలన వద్దని ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ ను ఛీకొట్టారు.. ఎన్నికల్లో ఘోరంగా ఓడించారు. అయినా జగన్ తన రక్తచరిత్రను ఆపడంలేదు' అంటూ మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. టీడీపీ కర్నూలు నేత గౌరీనాథ్ హత్యను ఉద్దేశించి లోకేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. బాబాయ్ ని చంపినట్లే జగన్ జనాలను చంపుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.జగన్ ఇప్పటికైనా హత్యా రాజకీయాలు ఆపేయాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేసమయంలో గౌరీనాథ్ హంతకులను వదిలే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. గౌరీనాథ్ కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడతామని, వైసీపీ దాడులకు చెక్ పెడతామని లోకేశ్ పేర్కొన్నారు.

# పర్సా సత్యనారాయణ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 10:
కామ్రేడ్ పర్స సత్యనారాయణ జీవితం నేటి తరం ఆదర్శవంతంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు సిఐటియు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్ మస్తాన్వలి సిఐటియు ఉపాధ్యక్షులు తోట మద్దులు కే ఎన్ డి గౌస్ సీనియర్ నాయకులు బి రామరాజు అన్నారు సోమవారం నంద్యాల పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ పర్సా సత్యనారాయణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం జరిగిన సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ నాగరాజు మాజీ జిల్లా అధ్యక్షులు ఎస్ మస్తాన్వలి నాయకులు తోట మద్దులు కేయండీ గౌస్ రామరాజులు మాట్లాడుతూ కామ్రేడ్ పర్స సత్యనారాయణ జీవిత జీవిత ఆరంభం ఉద్యమ కెరటాలలో ఆవిర్భవించిందని సింగరేణిలో అగ్నిజ్వాలు రగిలించింది అని, నైజాం రజాకారులను ఎదిరించి తీవ్ర నిర్బంధానికి పరస గురైనప్పటికీ డెత్ వారింటితో కాల్ చేయమని ఉత్తర్వులు ఇచ్చారు కామ్రేడ్ పర్సా సత్యనారాయణ దాదాపు 9 సంవత్సరాలకు పైగా జైలు జీవితం అనుభవించారు 1966లో ఎమ్మెల్యే పదవికి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమం సందర్భంగా రాజీనామా చేశారు 1970 సి ఐ టి ఆర్ ఆవిర్భాగం నుండి 2002 వరకు రాష్ట్ర అధ్యక్షులుగా అఖిలభారత ఉపాధ్యక్షులుగా పనిచేశారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ ఉద్యమం ఎర్రబావుట రెపరెపలాడటానికి బీజాలు నాటారని వర్గ సిద్ధాంతాన్ని అమలు చేయడానికి నిరంతరం కృషి చేశారని పర్సా జీవితం వ్యక్తిగతంగా అత్యంత నీడ నిరాడంబరంగా ఎమ్మెల్యేగా పనిచేసిన ఉన్నత స్థాయిలో ఉన్న ఒక్క సెంటు భూమి కానీ చిన్న ఇల్లు కానీ సంపాదించుకోలేదని వారు ఎమ్మెల్యే అలవెన్స్ చనిపోయే వరకు పార్టీకే జమ చేశారని కార్మిక నేత అనుసరించవలసిన నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారన్నారు పర్సా సత్యనారాయణ జీవితం ఒక కార్మిక వర్గ రాజ్యాన్ని సాధించాలని ఆశయానికి కట్టుబడి 70 సంవత్సరాలు ప్రజా ఉద్యమంలో గడిపిన ప్రధమ పి%% నాయకుల్లో ఒకరు అని వారి జీవితం ఒక కష్టాల కడలి అని సనాతన సంప్రదాయాల కుటుంబంలో జన్మించారని పర్సా వృత్తి జీవితం కార్మిక వర్గంతోనే ప్రారంభమైందని ఉద్యమ జీవితం కార్మిక రంగంలోనే కొనసాగిందని ఉద్యోగ ప్రారంభమైన జీవితం విప్లవోద్యమం కోసం వృత్తిని వదిలి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఓనమాలు దిద్దుకొని బొగ్గు కార్మికులను సంఘటిత పరచడంలో కృషి చేశారని ఏఐటీయూసీ నాయకునిగా ఎదిగిన అనంతరం సిఐటియు ఏర్పడ్డ తర్వాత రాష్ట్ర ప్రధాన బాధ్యతల్లో సుదీర్ఘంగా అధ్యక్షునిగా తన ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించారని అనేక ఆటుపోట్ల మధ్య సమరశీల కార్మిక ఉద్యమాన్ని కాపాడటంలో రాష్ట్రంలో కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన ఆశయాల కోసం కార్మిక హక్కుల కోసం కార్మికులంతా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాల ఎమ్మెల్యే ఎన్ ఎం డి. ఫరుక్ మరియు ఎన్ఎండి ఫిరోజ్ ని సన్మానించిన డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 10:**

నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ ని మరియు యువ నాయకులు ఎన్ ఎం డి ఫిరోజ్ ని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్ఛంతో వికలాంగులు అందరూ కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్,యువ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ....... వికలాంగులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి మాట్లాడుతూ...... జులై నెలలో వికలాంగుల పెన్షన్ గత మూడు నెలల కిందట పెంచిన 9000 మరియు జూలై నెల పెంచిన పెన్షన్ 6000 మొత్తం కలిసి 15, 000 వేల రూపాయలు , పెన్షన్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. పెన్షన్ తో వికలాంగుల అందరూ సంతోషపడుతున్నారన్నారు. ఎమ్మెల్యే దృష్టికి కొన్ని సమస్యలు తీసుకుని వెళ్లడం జరిగినది. ప్రభుత్వం ఏర్పడగానే న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మురహరి రావు, ప్రధాన కార్యదర్శి జహీరుద్దీన్ , డిజేబుల్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ సభ్యులు కిరణ్ కుమార్, ఎల్లయ్య, నబి రసూల్, ఖాదర్ బాషా, కుమార్, విజయ, సర్దార్, వినోద్, జైలాన్, జమాల్,మనన్, జహీర్, జగదీష్, అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు గుడ్ బై చెప్పిన కేసినేని నాని..!



ఆంధ్ర ప్రగతి విజయవాడ జూన్ 10: సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు కేశినేని నాని ప్రకటించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఆయన ఒక పోస్ట్ పెట్టారు."జాగ్రత్తగా ఆలోచించిన తర్వాత నేను రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. నా రాజకీయ ప్రయాణానికి స్వస్తి పలుకుతున్నాను. రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా విజయవాడ ప్రజలకు సేవ చేయడం అపురూపంగా భావిస్తున్నాను. విజయవాడ ప్రజల స్థైర్యం, దృఢసంకల్పం నాకు స్ఫూర్తినిచ్చాయి. వారి తిరుగులేని మద్దతుకు నేను ప్రగాఢ కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు."నేను రాజకీయ రంగానికి దూరంగా ఉన్నా, విజయవాడపై నా నిబద్ధత బలంగానే ఉంది. విజయవాడ అభివృద్ధికి నేను చేయగలిగిన విధంగా మద్దతు ఇస్తూనే ఉంటాను. నా రాజకీయ ప్రయాణంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఎన్నో జ్ఞాపకాలు, వెలకట్టలేని అనుభవాలతో నా తదుపరి జర్నీ మొదలుపెడుతున్నాను. విజయవాడ అభివృద్ధి, శ్రేయస్సు కోసం పాటుపడనున్న కొత్త ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు. విజయవాడ ప్రజలకు పదేళ్లపాటు సేవ చేసే అవకాశాన్ని కల్పించినందుకు మరోసారి వారికి కృతజ్ఞతలు" అంటూ ట్వీట్ చేశారు.కాగా, కేశినేని నాని మొదటగా 2008 అక్టోబరు 26న ప్రజారాజ్యం పార్టీలో చేరాడు. అందులో మూడు నెలలు మాత్రమే పని చేశాడు. 2009 లో తెలుగుదేశం పార్టీలో చేరాడు. 2014 సాధారణ ఎన్నికలలో విజయవాడ లోక్‌సభ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ తరుపున పార్లమెంటు సభ్యునిగా పోటీచేసి గెలుపొందాడు. 2019 సాధారణ ఎన్నికలలో తిరిగి అదే నియోజకవర్గం నుండి లోక్‌సభ సభ్యుడుగా ఎన్నికయ్యాడు. తన తమ్ముడు కేశినేని చిన్ని విజయవాడ పార్లమెంటు పరిధిలో టీడీపీలో కీలకంగా వ్యవహరించడం నచ్చకపోవడంతో 2024 జనవరి 10న టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేశాడు. అనంతరం వైసీపీ లో చేరి విజయవాడ ఎంపీగా పోటీ చేసి టీడీపీ తరపున పోటీ చేసిన తమ్ముడి చేతిలో పరాజయం పాలయ్యాడు. ఈ పరిణామాల నేపథ్యంలో రాజకీయాలకు దూరంగా ఉండాలని డిసైడ్ చేసుకున్నట్టు ప్రకటించారు.